


ఆసిఫాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలోని నాగపురి కాలనీలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వర్‌రావు




జైనూర్: పవర్‌హౌస్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రెబ్బెన: గోలేటిలో అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



ఆసిఫాబాద్ టౌన్ : ఆటో యూనియన్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి
- బీఆర్ఎస్‌లో చేరిన ఆటో యూనియన్ నాయకులు
- ఇంటింటా బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్20 : అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కార్మికులకు,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి ఉన్నతమైన మ్యానిఫెస్టో సిద్ధంగా ఉందన్నారు. అనంతరం ఆమెతో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం, అందించిన ఆనేక సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదల కడుపు నింపే విధంగా ఉందన్నారు. తమ పూర్తి మద్దతు అభ్యర్థి కోవ లక్ష్మికి ఇస్తున్నట్లు తెలిపారు. కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

**• బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

ఆసిఫాబాద్‌జిల్లాకేంద్రంలోని రాజంపేట, నాగపురి కాలనీలలో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు తన అనుచరులతో కలిసి ఇంటింటి ప్ర చారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టితో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం నాగపూర్ కాలనీకి చెందిన సుమారుగా 40 మంది వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నాగేశ్వర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు చాలా అభివృద్ధి చెందాయ న్నారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలు కాకుం డా మరిన్ని సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో ముందుంటుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధం శ్రీనివాస్, గోపాల్ నాయక్. సయ్యద్ నీసర్, తదితరులు ఉన్నారు.

**• కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

వాంకిడి, నవంబర్ 20 : బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు దీపక్ ముండే ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని వెలీకగ,లక్ష్మీపూర్,రింగారిట్ గ్రామాల్లో ఆయన కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా కోవలక్ష్మిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. అలాగే మాలీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని నార్లపూర్ గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మరోసారి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి కోవలక్ష్మిను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మాలీ సంఘం మాజీ మండలాధ్యక్షుడు గౌరయ్య, బెండారే కృష్ణాజి, అదే బాపూరావ్ హనుమ్మంతు,శంకర్ పాల్గొన్నారు.

**• జైనూర్ మండలంలో..**

జైనూర్ నవంబర్ 20 : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పేదల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, 50ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాడు చేయని అభివృద్ధి సంక్షేమాన్ని పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారని జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెస్రం పార్వతీ లక్ష్మన్ అన్నారు. జైనూర్‌లోని పవర్‌హౌజ్ కాలనీ, బాలాజీనగర్ ,శివాజీనగర్ తదితర వాడల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని , మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతీయాజ్‌లాల్, పవన్ జన్నావార్, మెస్రం అంబాజీరావ్, కోడప హన్నుపటేల్, సతీశ్ ముండే, లక్ష్మణ్, హైదర్, అఫ్రోజ్‌ఖాన్, నాయకులు ఉన్నారు.

**• జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ**

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 20: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి భారీ ఎత్తున యువకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కారు గుర్తుకు మన ఓటు అని నినాదాలు చేస్తూ యువకులు ర్యాలీ నిర్వహించారు. కుమ్రం భీం, అం బేద్కర్, వివేకానంద, గాంధీ చౌక్‌ల మీదుగా పట్టణంలోని ప్ర ధాన వీధుల్లో యువత నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోవ సాయినాథ్, కార్తీక్, సిద్దు, సాయి శ్రావణ్, సాయిరాం, అహ్మద్, సల్మాన్ పాల్గొన్నారు.

**• కోవలక్ష్మిని గెలిపించాలి**

రెబ్బెన, నవంబర్ 20: మండలంలోని పలు గ్రామాల్లో ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలులు ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామా ల్లో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న పథకాలు, గెలిచిన తర్వాత అమలు చేసే పథకాల గురించి వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**• ప్రతీ కుటుంబానికి అండగా బీఆర్ఎస్**

తిర్యాణి,నవంబర్ 20: పేద బడుగు బలహీన వర్గాల పార్టీగా నిలిచిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ అన్నారు. మండలంలోని చెలిమెల, రోంపల్లి, ఇర్కపల్లి, కొలాంగూడ, కొద్దుగూడ, తదితర గ్రామాల్లో ఎంపీపీ, ఆత్రం యూత్ ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్‌తో కలిసి ప్రభుత్వ పథకాలు,బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎడ్లబండ్ల ద్వారా ఇంటింటా వినూత్నంగా ప్రచారం చేపట్టారు. ఈ అసెం బ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి కోవ లక్ష్మిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆసిఫాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే ప్రచార కార్యక్రమంలో భా గంగా ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి మండలంలోని ఆయా గ్రామాలను సం దర్శించనుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మ న్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, చింతపల్లి, మెస్రంగూడ,రోంపల్లి సర్పంచ్‌లు ఆత్రం రుక్మిణి, ఆత్రం అన్నపూర్ణ, సిడాం, దిం దర్శ, నాయకులు శామనపల్లి బ్రహ్మం, కాసం రాజయ్య,ఆత్రం దేవ్ షా,కోట్నాక తిరుపతి, ఉర్వేత హన్మంత్, బొజ్జిరావు, శ్యాంరావు, చిక్రం కృష్ణ, ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**• రిటైర్డ్ ఎంప్లాయీస్ సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే సక్కు**

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 20: రిటైర్డ్ ఎంప్లాయీస్ సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయీస్ కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆసిఫాబాద్ జిల్లా జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షుడు కర్ణ గౌడ్ మాట్లాడుతూ, తమ సమస్యలు పెన్షన్,డీఏ, పెండిగ్ మెడికల్ బిల్లులు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సక్కు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. రిటైర్డ్ ఎంప్లాయీస్‌ను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,సేవలను గమనించి బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి గెలుపు కోసం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షుడు కర్ణ గౌడ్,సభ్యులు మధుసూధన్ గౌడ్, శంకర్, సదానందం, రమేశ్, కిష్టయ్య, కనకమ్మ, లింగయ్య, పెంటయ్య, నాయకులు గంధం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాంకిడి: నార్లపూర్‌లో ప్రచారం చేస్తున్న మాలీ సంఘం నాయకులు గౌరయ్య,కృష్ణాజీ



ఆసిఫాబాద్ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు



వాంకిడి: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న దీపక్ ముండే



ఆసిఫాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలోని రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



తిర్యాణి: చింతపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్